క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

కురవి: మండలంలోని నేరడ మోడల్ స్కూల్‌లో 2023–2024 విద్యాసంవత్సరంలో 6వ తరగతితోపాటు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.అరుణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 15వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మార్చి 8వ తేది నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. మార్చి 16వ తేదీన పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

భూఆక్రమణపై సర్వే



మహబూబాబాద్/మహబూబాబాద్ అర్బన్: నిజాం చెరువు, చెరువు శిఖం భూమి కూడా కబ్జా గురవుతుందని, సర్వే చేపట్టి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని జిల్లా కేంద్రానికి చెందిన ముల్లంగి ప్రతాప్‌రెడ్డి, పి శ్రీనివాస్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈనేపథ్యంలో తహసీల్దార్ నాగ భవాని సర్వేయర్ సంజీవను సర్వే చేయాలని ఆదేశించారు. కాగా బుధవారం సర్వేయర్ సంజీవ నిజాం చెరువు విస్తీర్ణం ఇతరత్రా విషయాలపై సర్వే చేశారు. విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వే అధికారి డీఐ దత్తు, ఐబీబీ వర్క్ ఇన్‌స్పెక్టర్ కిషోర్ తదితరులు ఉన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం



పెద్దవంగర: కాంగ్రెస్‌కు కార్యకర్తలే బలమని జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామచంద్రుతండా జీపీకి చెందిన 7వ వార్డు సభ్యుడు జాటోతు బాలాజీ నాయక్‌తో పాటు తండా వాసులు రమేష్, సోములు, వీరన్నలు కాంగ్రెస్‌లో చేరారు. జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డి జిల్లా కేంద్రంలోని తన నివాసంలో వారికి కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డికుంట తండా సర్పంచ్ జగ్గా నాయక్, ముత్యాల పూర్ణచందర్, పాషా, వేణు, సీతారాం నాయక్, హరికృష్ణ, దాసరి శ్రీనివాస్, అనపురం శ్రీనివాస్, కరుణాకర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కేసముద్రం: మండల కేంద్రంలోని గాంధీసెంటర్‌లో టీపీయూఎస్ 2023 నూతన సంవత్సరం టేబుల్, వాల్ క్యాలెండర్లను ఆసంఘం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధానకార్యదర్శి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు రాగి సోమనర్సయ్యచారి, శ్రీశైలం పాల్గొన్నారు.

సామగ్రి దగ్ధం



మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన వీరబోయిన నరేష్ ఇంట్లో విద్యుదాఘాతం సంభవించి బుధవారం ఇంటి సామగ్రి పూర్తిగా దగ్ధమైంది. నరేష్ తల్లి నీలమ్మ పత్తి ఏరేందుకు వెళ్లగా, తమ్ముడు సురేష్ కరెంటు పని కోసం వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో లేరు. ఒక్కసారిగా పొగలతో కూడిన మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులను సమాచారం అందించారు. ప్రమాదంలో నరేష్ ఇంట్లో దాచి ఉంచిన రూ.25 వేల నగదు, ఫ్రిజ్, టీవీ, బియ్యం, కూలర్, ఫ్యాన్లు, ఇతర వస్తువులు, దుస్తులు, ఫర్నిచర్ అగ్నికి ఆహుతి అయ్యాయి. బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది.

కనీస వేతన చట్టం అమలు చేయాలి



పెద్దవంగర: వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతనం చట్టం చేసి అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముంజంపల్లి వీరన్న అన్నారు. దేశంలో 14 కోట్లకు పైగా ఉన్న వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతం చట్టం తేవాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యలయంలో తహసీల్దార్ రమేష్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు గుగులోత్ పూల్‌సింగ్, నాయకులు రాములు, వెంకన్న, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

ఖమ్మం జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభకు మానుకోట జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లారు. పలు గ్రామాలనుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో వెళ్లగా.. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు.

– సాక్షి నెట్‌వర్క్



మరిపెడ: సభకు వెళ్తున్న వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి దయాకర్‌రావు



మరిపెడ రూరల్: తండధర్మారం నుంచి..



గూడూరు నుంచి..



డోర్నకల్ నుంచి..



చిన్నగూడూరు: బస్సులను ప్రారంభిస్తున్న నాయకులు



నెల్లికుదురు: ఖమ్మం సభకు వెళ్తున్న చిన్ననాగారం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



బయ్యారం: గురిమెళ్ల నుంచి..



కురవి: మోద్గులగూడెం నుంచి..



కేసముద్రం: తరలివెళ్తున్న బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

కొత్తగూడ: కంటి వెలుగు పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని పీహెచ్‌సి వైద్యాధికారి శివ ప్రసాద్ కోరారు. గురువారం నుంచి కొత్తగూడ గ్రామపంచాయతీ పరిధిలోని రైతు వేదికలో కొత్తగూడ, మైలారం, కిష్టాపురం, గాంధీనగర్ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు పరీక్షలు చేయనున్నట్లు వెల్లడించారు.

ఏర్పాట్లు పూర్తి

చిన్నగూడూరు: రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికీ వైద్యాధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. క్షేత్ర స్థాయిలో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఇప్పటికే అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బందితో పాటు సర్పంచులు, ఎంపీటీసీలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లను ఇందులో భాగస్వాములను చేయనున్నారు. వికలాంగులు, వృద్ధులకు ప్రత్యేకమైన వాహనం సిద్ధం చేశారు. శిబిరాల వద్ద మంచినీరు, కుర్చీలు, షామియానాలు తదితర కనీస వసతులను ఏర్పాట్లు చేశామని వైద్యాధికారి ప్రవీణ్ తెలిపారు.



కంటి వెలుగు కోసం ఏర్పాటు చేసిన వాహనం వద్ద వైద్య బృందం

జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే శిక్షించాలి

నెహ్రూసెంటర్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య, బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ దార్ల శివరాజ్, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రాంమ్మూర్తి, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల యూనియన్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టులపై రోజు రోజుకూ దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని అందుకు బాధ్యులైన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ నిజాలను నిర్భయంగా వెల్లడించడంలో జర్నలిస్టులు ముందున్నారని తెలిపారు. కొన్ని శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై వార్తకథనాలు రాసిన జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. జిల్లా అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. నేడు మానుకోట జిల్లా కేంద్రంలోని గంగపుత్ర సంఘ భవన్‌లో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, బీసీ జర్నలిస్టుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి జర్నలిస్టులు హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో మంద శశికుమార్, పాలెపాక వెంకన్న, రామకృష్ణ, కట్కూరి ప్రసాద్, రవినాయక్, గొర్రె చిట్టిబాబు, చందా శ్రీను, సహదేవ్, కిరణ్‌కుమార్, యాకాంబ్రం, మనోహర్, బాలునాయక్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు, జర్నలిస్టులు

నిరుద్యోగులకు ఉపాధి చూపడం అభినందనీయం



బన్సీలాల్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

గూడూరు: పీఎం నరేంద్రమోదీ నిరుద్యోగ యువతకు, చిరు వ్యాపారులకు అందించిన ముద్ర రుణాలతో పాటు ఇతర లోన్లను అందిస్తూ ఉపాధి చూపడం అభినందనీయమని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు కార్యాలయంలో బుధవారం బ్యాంకు సేవలను మండలంలోని మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతాలకు సేవలందిస్తూ గుర్తింపు పొందిన బ్యాంకు మేనేజర్ బన్సీలాల్‌ను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనియన్ బ్యాంకు మేనేజర్‌గా గ్రామీణ ప్రాంతాలను సందర్శించి బ్యాంకు సేవలను వివరిస్తూ, ఖాతాదారులకు ఉపాధి మార్గాలు చూపడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవలందించిన మేనేజర్‌కు ఖాతాదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాంబాబు, మోతీలాల్, మోదీనాయక్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో అడ్మిషన్లపై అవగాహన సదస్సు

మహబూబాబాద్ అర్బన్: తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో అడ్మిషన్లపై అవగాహన సదస్సును నేడు జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ ఇమామూద్దీన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ విద్యార్థుల తల్లిదండ్రులకు కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. 2023– 24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం టిమ్రీస్ సంస్థ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఇతర విద్యార్థులకు సీట్లు అన్ని భర్తీ అవుతుండగా ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన సీట్లు మాత్రమే ఈ సంవత్సరం పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మస్జీద్ కమిటీ సభ్యులు ఇమామ్లకు, మౌజన్, వివిధ సంఘాల నాయకులకు, స్వచ్ఛంద సంస్థ బాధ్యులకు, రాజకీయ ప్రతినిధులకు, ఈద్గా, కబరస్తాన్ కమిటీ సభ్యులు, మదర్సా పెద్దలు, మేధావులు, విద్యావంతులు ఈ సదస్సుకు హాజరుకావాలని కోరారు.



కరపత్రాలను అందజేస్తున్న ప్రిన్సిపాల్

ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి




పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్ : నాగర్ కర్నూలులో ఈ నెల 22న జరుగనున్న దళిత గిరిజన ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అన్నారు. దళిత గిరిజన ఆత్మగౌరవ సభ పోస్టర్లను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజినీకాంత్‌తో కలిసి ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నగరిగారి ప్రీతం ఆదేశాల మేరకు మాట్లాడుతూ.. దళిత గిరిజన ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళిత, గిరిజన, బహుజనులపై జరుగుతున్న దాడులకు నిరసనగా నాగర్ కర్నూల్ లో సభను ఏర్పాటు చేశారన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సభకు హాజరు కావాలని, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు సభకు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ దబ్బేటి రమేష్, రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్, రాష్ట్ర మహిళా కన్వీనర్ కురాకుల భారతి, కౌన్సిలర్ పోతురాజు రాజు, సల్వాది దిలీప్, పుప్పాల కమలేందర్, జిలుగుల భాస్కర్, కోర్ని అనిల్, నలమాస వెంకన్న, ఈదురు సైదులు, జమీల్ పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

కొత్తగూడ: యువత అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్ అన్నారు. గుంజేడు గ్రామానికి చెందిన ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డి, వాలీబాల్, షటిల్ క్రీడలను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో పాటు విద్య, ఉపాధి రంగాల్లో రాణించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీపడి దిగులు చెందకుండా యువ పారిశ్రామికులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు పుష్పలత, సర్పంచ్ రజిత, ఎంపీటీసీ సభ్యురాలు బూర్క పుష్పలత, బీజేపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ

గ్రామాలను విడదీసే కుట్ర చేస్తున్నారు

కొత్తగూడ: ఏజెన్సీ గ్రామాలను విడదీసేందుకు కొందరు స్వార్థ రాజకీయ నాయకులు కుట్ర చేస్తున్నారని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు ఆరోపించారు. మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడ మండలంలోని గుండం, ఎంచగూడెం, పొగుళ్లపల్లి, సాదిరెడ్డిపల్లి, కోనాపూర్, ఓటాయి గ్రామ పంచాయతీలను నూతనంగా ఏర్పడే మల్లంపల్లిలో లేదా.. వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలో విలీనం చేసేందుకు గ్రామ పంచాయతీ తీర్మానం ఇవ్వాలని సర్పంచులపై అధికారపార్టీ నాయకులు ఇద్దరు ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఇలాగే కొనసాగితే ఆదివాసీల సహనం నసించి దాడులకు దారి తీసే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. వెంటనే వారి ప్రయత్నాన్ని విరమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

అరెస్టులు అప్రజాస్వామికం



గార్లలో..



గంగారంలో..



పెద్దవంగరలో..

మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ఆ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. ఖమ్మంలో బీఆర్ఎస్ సభ నిర్వహణ నేపథ్యంలో ముందస్తుగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను మహబూబాబాద్ టౌన్ పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో డీసీసీ ఉపాధ్యక్షుడు నీరుటి లక్ష్మీనారాయణ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రసాద్ నాయక్, సల్వాది దిలీప్, గంధసిరి శ్రవణ్, భాస్కర్, అశోక్, నీరుటి సురేష్, భూక్య శ్రీను, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు

గంగారం : బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ నేపథ్యంలో మండల కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై వదిలిపెట్టారు.

ముందస్తు అరెస్టులు సరికాదు..

గార్ల: మండలంలోని అఖిలపక్షం నాయకులను ముందస్తు అరెస్టులు చేయించడం సరికాదని సీపీఎం జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రలోబాలకు గురిచేసి ఖమ్మం సీఎం సభకు తరలించారని ఆరోపించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో సీపీఐ, సీపీఎం, న్యూడెమోక్రసీ, టీడీపీ నాయకులు కట్టెబోయిన శ్రీనివాసరావు, జి సక్రు, జంపాల వెంకన్న, ఈశ్వర్‌లింగం, బి లోకేశ్వరరావు, ఆడెపు వెంకటేశ్వర్లు, కత్తి సత్యం, జగదీష్, వెంకటేశ్వర్లు, రాజేష్ ఉన్నారు.

బీజేపీ నాయకుల అరెస్టు

దంతాలపల్లి: మండలకేంద్రంలో మంగళవారం బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఏఎస్సై చందర్ తెలిపారు. ఖమ్మం బహిరంగ సభ నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు వారిని అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. అరెస్టు చేసినవారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, మండల అధ్యక్షుడు సందెల శ్రీనివాస్, నాయకులు దాసరి మురళి, అల్లం సాయి కుమార్, ప్రవీణ్ ఉన్నారు.

బీజేపీతోనే తెలంగాణకు విముక్తి

పెద్దవంగర: ఖమ్మం బహిరంగ సభ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి సొంత పూచకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్ మాట్లాడారు. అరెస్టు అయిన వారిలో మండల అధ్యక్షుడు సుధాకర్, తలారి సోమయ్య, జలగం ఆనంద్ ఉన్నారు.



మహబూబాబాద్ రూరల్: పోలీసు స్టేషన్ ఆవరణలో మాట్లాడుతున్న మురళీనాయక్



అరెస్టుఅయిన బీజేపీ నాయకులు

ప్రజావ్యతిరేక విధానాలపై తిరగబడండి

గూడూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేపట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో పార్టీ మండల కార్యకర్తల సమావేశం ఈసం రామయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతిచెందిన పార్టీ అమరవీరులు అర్పనపల్లి రాజేశ్వర్‌రావు, భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, లింగయ్యలకు సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు మద్దతు పలుకుతూ దేశాన్ని ఇబ్బందులకు గురిచేసే పనిలో ఉందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యా సంస్థలకు స్వంత భవనాలు లేవని, వాటన్నిటినీ అద్దె భవనాల్లో కొనసాగిస్తూ, సీఎం కేసీఆర్ ప్రభుత్వ ఆస్తులను అమ్ముకునే పనిలో పడ్డారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుపై వ్యతిరేకత చూపుతూ తిరగబడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నూకల ఉపేందర్‌యాదవ్, బందెల వీరస్వామి, గుండగాని సత్తయ్య, కటకం బుచ్చిరాములు, రమేష్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘననివాళి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం నివాళులర్పించారు. టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఆయన చేసిన సేవలను కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



కేసముద్రంవిలేజ్‌లో నివాళులర్పిస్తున్న అభిమానులు

ప్రైవేట్ పాఠశాలలపై చర్య తీసుకోవాలి



వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థుల నుంచి అధిక ఫీజులను వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మధు మాట్లాడుతూ.. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలో ఎలాంటి సౌకర్యాలు లేవని అందులో భాగంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎంఈఓలకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని, అదేవిధంగా జిల్లాలోని ఎంఈఓపై జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తూన్నా ప్రైవేటు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారి సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు గుగులోత్ సూర్యప్రకాష్, గందసిరి జ్యోతిబసు, కురవి మండల అధ్యక్ష కార్యదర్శులు వీరేందర్, మురళి, మహేష్, నవీన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

స్థలాన్ని రక్షించి అభివృద్ధి చేయాలి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపల్ పరిధి 22వ వార్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, పాలకేంద్రం రోడ్డులో ఉన్న విలువైన 800 గజాల భూమిని రక్షించి అభివృద్ధి చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారధిరెడ్డి అన్నారు. కబ్జాకు గురవుతున్న స్థలాన్ని బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణకార్యదర్శి పెరుగు కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చింతకుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు